# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**గుడూరు శిఖరజనసాక్షి:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఎంఈఓ హరేరామ్ అన్నారు. శాఖా గ్రంథాలయం గుడ్లూరులో గ్రంధపాలకుడు యల్.ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వేసవి శిక్షణా శిబిరం తరగతులను మండలం విద్యాశాఖ అధికారి బి.హరేరామ్ ఈ తరగతులను ప్రారంభించారు. అలాగే విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు సూరపరాజు నాగేంద్ర ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మహంకాళి ప్రసాద్,మండల సీఆర్ఎంటి షేక్ సుభాని పాల్గొన్నారు. ఎంఈఓ హరిరామ్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వం వారు ఈ వేసవి సెలవులలో విద్యార్థులకు పౌరగ్రంథాలయాల ద్వారా ఉచిత వేసవి శిక్షణా శిబిరం తరగతులను నిర్వహించడం జరుగుతుంది. ఈ తరగతులకు విద్యార్థులు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని తద్వారా మీ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని,ఈ సెలవులలో సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండి గ్రంథాలయంలో ఉండే పుస్తక సంపదను ఉపయోగించుకొని వాటి ద్వారా మీ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ కోరారు. ఈ శిక్షణ తరగతులు ఈరోజు నుండి జూన్ 6 వరకు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించబడతాయని గ్రంథ పాలకుడు ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**వలేటివారిపాలెం శిఖరజనసాక్షి:** సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వలేటివారిపాలెంతో పాటు పోకూరు,చెర్లోపాలెం,కలవళ్ల,అంకభూపాలపురం,నలదలపూరు గ్రామాల్లో ప్రపంచ కార్మిక దినోత్సవం మే1వ తేదిన మే డే సందర్భంగా జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను, అలాగేసాయంత్రం 3:30గంటలకు జరిగే కార్మిక ప్రదర్శనలో కార్మికులు,ఉద్యోగులు,రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ కోరారు. వలేటివారిపాలెం మండల కేంద్రంలో మంగళవారం సీఐటీయూ మండల సమావేశం కోకన్వీనర్ ఎస్.డి గౌస్ బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు పోరాడారని గుర్తు చేశారు. ఈరోజు కేంద్రంలో రాష్ట్రంలో పాలకులు పనిగంటలను పెంచి, లేబర్ కోడ్లను తెచ్చి ఉన్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను నానా ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. మేడే స్ఫూర్తితో పనిగంటల తగ్గింపు కోసం పోరాడాలని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అన్నీ గ్రామాలలో జరిగే సీఐటీయూ జెండా ఆవిష్కరణల కార్యక్రమాలలో కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## డీజిల్ , పెట్రోల్ కొరత నివారించాలి -సీపీఐ కార్యదర్శి సురేష్‌బాబు



**కందుకూరు శిఖరజనసాక్షి:** గత కొద్ది రోజులుగా ఏపీలో డీజిల్, పెట్రోలు దొరకక రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాని సీపీఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్ బాబు అన్నారు. పలు జిల్లాలలో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. రాష్ట్రంలో పెట్రోల్ బంకుల వద్ద నోస్టాక్ బోర్డులు పెట్టినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదన్నారు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అధికారులు సమీక్షలకే పరిమితమైతే సమస్య తీరడంలేదని,డీజిల్ కొరతతో కృష్ణ, గోదావరి డెల్టా ప్రాంత రైతాంగంతో సహా రాయలసీమ నిమ్మ పంట రైతులు కూడా విలవిల లాడుతున్నారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రవాణా వ్యవస్థ స్తంభించి,ఆ భారం అన్ని రంగాలపై పడుతుందని,నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యవసర పరిస్థితిగా గుర్తించి యుద్ధ ప్రాతిపదికన డీజిల్,పెట్రోల్ కొరత నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బస్సు ప్రమాద బాధితులకు వైద్యం అందించిన వైద్య బృందాన్ని అభినందించిన కలెక్టర్

మార్చి నెల 26న జరిగిన మార్కాపురం బస్సు ప్రమాదంలో గాయపడి 17 మంది చికిత్స కోసం జిజిహెచ్‌లో చేరిన వారికి మెరుగైన చికిత్స అందించిన వైద్య బృందం



వైద్య బృందాన్ని అభినందిస్తున్న కలెక్టర్ రాజాబాబు



మాట్లాడుతున్న జిల్లా రెవిన్యూ అధికారిచిన ఓబులేసు

**ఒంగోలు శిఖర జనసాక్షి:** మార్కాపురం బస్సు ప్రమాద బాధితులకు పూర్తి స్థాయిలో, సకాలంలో వేగంగా వైద్యం అందించిన జిజి హెచ్ వైద్య బృందాన్ని, సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాజాబాబు మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. వివిధ రకాల తీవ్రమైన గాయాలతో జిజిహెచ్‌కు వచ్చిన వారిని క్యాజువాలిటీలో చేరిన నాటి నుంచి శ్రద్ధ వహించారని జిల్లా రెవిన్యూ అధికారి బి. చిన ఓబులేసు చెప్పారు. మార్కాపురం బస్సు ప్రమాద బాధితులు అందరూ డిశ్చార్జి అయిన నేపథ్యంలో జిజిహెచ్ సూపరెంటెండెట్ ఛాంబర్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను డిఆర్ఓ వెల్లడించారు. మర్చి నెల 26 జరిగిన మార్కాపురం బస్సు ప్రమాదంలో గాయపడిన 17 మంది చికిత్స కోసం జిజిహెచ్‌లో చేరారు. వీరందరికీ డాక్టర్లు వెంటనే స్పందించి వైద్యం అందించారని, జిల్లా కలెక్టర్ రాజాబాబు మార్కాపురం బస్సు ప్రమాద ప్రాంతం నుంచి పర్యవేక్షించారని, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యక్షంగా వైద్యం అందుతున్న తీరును పరిశీలించారని అయన తెలిపారు. జిజిహెచ్ సూపరింటెండెంట్‌తో పాటు ఆయా విభాగాధిపతులు,వైద్యులు, సిబ్బంది అందరూ శ్రద్ధతో వైద్యం చేసారని,ఒక్క మరణం కూడా లేకుండా వైద్యం అందించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. పేషెంట్ శ్రీహరిని మాత్రం గుంటూరు జిజిహెచ్‌కు రెఫెర్ చెయ్యగా అయన కూడా పూర్తిగా కోలుకొని డిశ్చార్జి అయ్యారన్నారు. ఈ మేరకు నేడు జిల్లా కలెక్టర్ జిజిహెచ్ సూపరెంటెండెంట్ ,వైద్యులను పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు అని డిఆర్ఓ తెలిపారు. ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించడంలో గౌరవ ప్రజా ప్రతినిధుల చొరవను అభినందిస్తున్నాము. మంత్రి గొట్టిపాటి రవికుమార్,డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి,శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, డా.ఉగ్ర నరసింహ రెడ్డి,ఇంటూరి నాగేశ్వరరావు,బిఎన్ విజయ్ కుమార్, ఓడా చైర్మన్ రియాజ్ క్షతగాత్రులను పరామర్శించి,వారికీ సత్వర వైద్య సేవలు అందించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. అదే విధంగా పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి ప్రత్యేకంగా సూపరెంటెండెంట్ వారిని పిలిపించుకొని వైద్యం అందుతున్న తీరును తెలుసుకొని పలు మార్లు వారి గురించి వాకబు చేశారన్నారు. లివర్ గాయం,కాలికి ఫ్రాక్చర్‌తో బాధపడుతున్న వారికి తొలి రోజే శస్త్ర చికిత్స అందిచామన్నారు. బాధితులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం కూడా అందించినట్లు చెప్పారు. సూపరింటెండెంట్ మాణిక్యరావు మాట్లాడుతూ ఇలాంటి తీవ్రమైన కేసులను విజయవంతంగా పూర్తి చేసిన జిజిహెచ్ వైద్యులను, సిబ్బందిని,ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇది మా నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. ఇలాంటి ట్రీట్మెంట్‌కు ప్రైవేట్ వైద్యశాలలో 50 లక్షల వరకు ఖర్చు అవుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ అధికారి,జిల్లా వైద్య అధికారి నిరంతరం తమతో సంప్రదించి తోడ్పాటు అందించారు అని అన్నారు. జిల్లాలో ఎలాంటి విపత్తులు ఎదురైనా వేగంగా స్పందించి వైద్యం అందించటంలో జిజిహెచ్ ఎల్లప్పుడూ ముందు ఉంటుంది అని సూపరింటెండెంట్ తెలిపారు. ఈ సమావేశంలో సిఎస్ఆర్ఎమ్ మాధవి లత,అడ్మినిస్ట్రేటర్ అద్దెయ్య,డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు,ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అసమర్ధత పాలన వలనే ఇంధన కొరత-దద్దాల





**కనిగిరి శిఖర జనసాక్షి:** రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్,డీజిల్ కొరతపై కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. కనిగిరి పట్టణం ఏపీయస్ ఆర్టీసీ డిపో వద్ద గల పెట్రోల్ బంకును ఆయన మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్ కొరత ఏర్పడటానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అసమర్ధ పాలనే కారణమని విమర్శించారు. ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం వలనే ఇంధన కొరత ఏర్పడిందని మండిపడ్డారు. ఇంధన కొరతతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెట్రోల్,డీజిల్ దొరక్కా ప్రజలు బంకుల వద్ద పడిగాపులు కాయల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఇంధనం కొరత లేదని కూటమి నేతలు బుకాయించడం సమంజసం కాదన్నారు. చంద్రబాబు సర్కార్ ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు క్యూలైన్ కష్టాలు తప్పడం లేదన్నారు. విత్తనాలు,ఎరువులు కోసం రైతులు,రేషన్ కోసం,గ్యాస్ కోసం, పెట్రోల్, డీజిల్ కోసం ప్రజలు క్యూ కట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. సమస్యను గుర్తించి చక్కదిద్దడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటం తప్పపని కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రెండేళ్లు కరోనా కష్ట కాలంలో రాష్ట్రంలో అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు గురి కాకుండా పరిపాలన చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో షేక్.అబ్దుల్ గఫార్, మడతలకస్తూరిరెడ్డి,వైఎంప్రసాద్ రెడ్డి,గంగసాని హుస్సేన్‌రెడ్డి,గాయం బలరామిరెడ్డి,గాయంసావిత్రి,యక్కంటి శ్రీనివాసుల రెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి,కటికల వెంకటరత్నం,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,తమ్మనేని సుజాత,అయిమల్ల నాగమణి,ఓకే రెడ్డి,గట్ల విజయభాస్కర్ రెడ్డి,రాచపూడి మాణిక్యరావు,రామనబోయిన శ్రీనివాసులు,ఆవుల భాస్కర్‌రెడ్డి,మూలే గోపాల్ రెడ్డి, డాక్టర్ షేక్.నాయరసూల్, గూడూరి అబ్రహంలింకన్, ఎర్రబల్లిదేవరాజు,సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,షేక్ పోలీచర్ల రహీంభాష,కంటూ గురవయ్య,పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి,దర్శిసుబ్రహ్మణ్యం,దర్శి ఫణికుమార్,పైడిమర్రి ఫణికుమార్, మూలె రాజశేఖర్‌రెడ్డి, కోఆప్షన్‌నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు,కస్తాలబాలాజీ,చింతం శ్రీనివాసులు,పలుకూరిభాస్కర్,రుద్రపాటి సల్మాన్‌రాజు,దమ్ము వెంకటయ్య,షేక్.ఫయాజ్,షేక్.ఖాసిం వలి,షేక్ కరీముల్లా,షేక్.నాగూర్‌వలి,దద్దాలరాములు,వంకదారిరాజా,షేక్.సన్నీ,చీమల దిన్నె రమేష్,పెరికల వెంకటేశ్వర్లు, ముత్యాల ప్రతాప్,కుమ్మరికుంటరవి,మితికాల బాలకృష్ణ,ఎలిక అచ్చయ్య,పోదిలి చెన్నకేశవులు,సంగు కృష్ణారెడ్డి,మడతల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి జగన్ మోహన్ రెడ్డి దారుణ హత్యకు ఖండన

## భారత రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛ హక్కును కాలరాస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఆంధ్రజ్యోతి విలేఖరిపై చిత్తూరు జిల్లా వీకోటలో దారుణ హత్యపై ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ సురేష్ స్పందించాలి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు

**కందుకూరు శిఖర జనసాక్షి:** రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు హత్యలపై జ్యూడిషియల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేయాలి. పజలకు ప్రభుత్వాలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి దారుణ సంఘటనకు కారకులైన అధికార పక్షమైన,ప్రతిపక్షమైన ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని ఏపీయూడబ్ల్యూజే కందుకూరు ప్రాంతీయ అధ్యక్ష,కార్యదర్శులు కొల్లూరి హరిబాబు జి.యం.కిష్టఫర్ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు ఉప్పుటూరి మాధవరావులు ఒక సంయుక్త ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. జరుగుతున్న వాస్తవ సంఘటనలపై వార్తలను ప్రచురింప చేస్తే ఇలాంటి దారుణాలకు పాల్పడతారా..ఇది హేమమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. దీనిపై రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ బాధ్యత వహించి జర్నలిస్టులపై ఇలాంటి దారుణాలు జరగకుండా రాష్ట్రంలో ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జ్యూడిషియల్ ఎగ్జిక్యూటివ్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని హరిబాబు, కిష్టఫర్,ఉప్పుటూరు మాధవరావు కోరారు.

Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL),PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1, BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com